| Publication | Edition | Page No. | Date |
|---|---|---|---|
| Andhra Jyothi | Hyderabad | 12 | 24 June 2010 |

# మన్య ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్పులు

బంజారాహిల్స్, జూన్ 23(ఆన్‌లైన్): ఉన్నత విద్యనభ్యసించాలని ఉన్నప్పటికీ ఆర్థిక కారణాలతో ఇబ్బంది పడే విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు మన్య ఎడ్యుకేషన్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ సంయుక్తాధ్వర్యంలో స్కాలర్‌షిప్పులను ఇస్తున్నట్టు మన్య ఎడ్యుకేషన్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆరాధన కె మహ్నా తెలిపారు. బంజారాహిల్స్‌లోని సంస్థ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. జీమ్యాట్, టోఫెల్, జీఆర్ఈ వంటి ప్రవేశ పరీక్షలకు అంతర్జాతీయ శిక్షణ ఇస్తున్న ప్రిన్సిటన్ రివ్యూ ద్వారా ఈ స్కాలర్‌షిప్‌లను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో ఉన్న మూడు శాఖల ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను ఎంపిక చేస్తున్నట్టు చెప్పారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఎఎమ్ కన్నన్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసి ఉన్నత విద్యనభ్యసించడానికి స్కాలర్‌షిప్‌ల ద్వారా ప్రోత్సహిస్తున్న మన్య ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్‌ను అభినందించారు.